ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం। 3। జూలై। 2025 పేజీలు 5

## స్వదేశానికి అన్వేష్ మృతదేహం



2

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో... పురోగతి సాధించాలి

నిజామాబాద్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి





3





## గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

4

కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్

## నిజాంసాగర్ ప్రాజెక్టు సందర్శన

5



# స్వదేశానికి అన్వేష్ మృతదేహం



**కమ్మర్ పల్లి. జులై 2,ప్రజా జ్యోతి.** ప్రభుత్వ సాయం తో ఓమన్ లో చనిపోయినా హాసకొత్తూరు కు చెందిన జుంబరత్ అన్వేష్ ఆత్మహత్యకు పాల్పడటం వలన కంపెనీ స్పందించక 15రోజుల నుండి చాలా యిబ్బంది గురై ఇట్టి విషయం ప్రభుత్వం ద్రుష్టి కి ఈ రావత్రి అనిల్ మరియు ముత్యాల సునీల్ రెడ్డిలు కలిసి గల్ఫ్ కన్వీనర్ బీంరెడ్డి దృష్టి కి తీసుకవెళ్లగా వారు స్పందించి మన దేశం ఎంబసీ తో మాట్లాడి మృతదేహం త్వరగా రావడానికి వారు కృషి చేసినారు మరియు మన విమానాశ్రయం నుండి ప్రభుత్వం తరపున ఎటువంటి ఖర్చులు లేకుండా అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేసి గల్ఫ్ మృత దేహం ఇంటికి చేరడానికి ప్రభుత్వం చాలా సహాయం చేసింది కుటుంబ తరపున రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ సాయం తో స్వదేశానికి వచ్చిన మృతదేహం ఓమన్ లో



చనిపోయిన %ఝ్ఘుయిఝెశ్రీఝ్త్రబతీ% కు చెందిన జుంబరత్ అన్వేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు కంపెనీ వారు స్పందించక 15రోజుల నుండి చాలా యిబ్బందిపడ్డారు ఇట్టి విషయం ప్రభుత్వం ద్రుష్టి కి ఈ రావత్రి అనిల్ మరియు ముత్యాల సునీల్ రెడ్డి గల్ఫ్ కన్వీనర్ బీంరెడ్డి దృష్టి కి తీసుకవెళ్లగా వారు స్పందించి మన దేశం ఎంబసీ తో మాట్లాడి మృతదేహం త్వరగా రావడానికి వారు కృషి చేసినారు మరియు మన విమానాశ్రయం నుండి ప్రభుత్వం తరపున ఎటువంటి ఖర్చులు లేకుండా అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేసి గల్ఫ్ మృత దేహం ఇంటికి చేరడానికి ప్రభుత్వం చాలా సహాయం చేసింది కుటుంబ తరపున రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

# ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షుడిగా రాములు



**ఇందల్వాయి ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండలానికి చెందిన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు దీనిలో అధ్యక్షునిగా ఇందల్వాయి గ్రామానికి చెందిన జెగ్గరాములు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎన్నుకున్నందుకు సమస్యల పైన కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి,శివ,రమేష్, తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




# ఎడపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**బోధన్ జూలై 02. (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్రంలోని గంగాభవాని ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.వైద్యురాలు భారతజ్యోతి గ్రామస్తులకు బిపి,షుగర్,టిబి వంటి తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్య శిబిరం వద్దకు గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.సమస్య ఏ కొద్దిగా పెరిగిన వైద్యులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా కోరారు.వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రతినిధులు గంగా ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాలు, పలకలు వితరణ

**రెంజల్, జులై 02(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలం నీలా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం దేవత యమునా మిత్ర గ్రూప్స్, పతాంజలి మహిళ యోగ సెంటర్ వారు నీలా ఉపాధ్యాయులు అమర జలంధర్ గౌడ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్సిల్, పలకలు, షాప్ నర్సు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భముగా రెంజల్ మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు మాట్లాడుతూ నీలా ప్రాథమిక పాఠశాలలో చదివే నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని దేవత యమునా మిత్ర గ్రూప్ సభ్యులు, పతాంజలి మహిళా యోగ సెంటర్ సభ్యులు మానవ దృక్పథంతో విద్యార్థిని, విద్యార్థులను ఆదుకోవాలని సంకల్పంతో నోట్ బుక్స్, పెన్సిల్, పలకలు, షాప్ నర్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టిన సభ్యులు అభినందనీయమని కొనియాడారు. ఈ పటిష్టమైన కార్యక్రమాన్ని చేపట్టిన యమునా మిత్ర గ్రూప్ సభ్యులు, పతాంజలి మహిళ యోగ సెంటర్ సభ్యులను ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఇల్తెపు శంకర్, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు టి. సోమలింగం గౌడ్, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్, ఉపాధ్యాయులు సాయిబాబా, శ్రీనివాస్ రెడ్డి, లింగన్న, రాజశ్రీ, గ్రామ పెద్దలు సద్దాం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# భోజనం నాణ్యతగా ఉండాలి

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 2** నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామం ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో గంగాధర్ సందర్శించారు. తరగతి గదులను, మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు. తదానంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యోగేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అజ్మత్ ఖాన్ కు ఘన సన్మానం

**నిజామాబాద్ రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి న్యూస్** ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ క్రీడా జర్నలిస్టు అజ్మత్ ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అజ్మత్ ఖాన్ క్రీడలపై చూపిన అభిరుచి, అంకితభావం అత్యంత ప్రశంసనీయమైనది. ఆయన జర్నలిజం ద్వారా ఎంతో మంది క్రీడాకారులకు గుర్తింపు లభించింది. ఇలాంటి వ్యక్తుల సేవలకు మరింత గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది, అని తెలిపారు. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ పవన్ కుమార్, పేట అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, టీజీ పేట గోపిరెడ్డి రాజేందర్, సాయిలు, ప్రశాంత్, ఫరూక్, వినోద్ నాయక్, వినోద్ రెడ్డి పాల్గొన్నారు



# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా గిరిజన సంక్షేమ అధికారి

**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి జూలై 2** నిజామాబాద్ జిల్లా స్థానిక గిరిజనులకు తెలియపరుచునది ఏమనగా, బెస్ట్ అవైలేబుల్ స్కూల్ స్కీం 2025-2026 విద్యా సంవత్సరమునకు గాను ఇంగ్లిష్ మీడియం లో 3 వ తరగతి, 5 వ తరగతి మరియు 8 వ తరగతి ప్రవేశము కొరకు గిరిజన బాల బాలికల నుండి దరఖాస్తులు ఈ క్రింది విధముగా స్వీకరించబడుచున్నవి. బెస్ట్ అవైలేబుల్ స్కూల్ స్కీంలో ప్రవేశము కొరకు తల్లిదండ్రుల సంవత్సర ఆదాయము రూ.1.50 లక్షలు గ్రామీణ ప్రాంతముల వారికి మరియు రూ.2.00 లక్షలు పట్టణ ప్రాంతముల వారికి ఆదాయము మించరాదు (కులము మరియు ఆదాయము ధృవపత్రము మీ సేవా ద్వారా పొందిన ధృవపత్రములు సమర్పించవలెను).. 3వ తరగతి, 5వ తరగతి మరియు 8వ తరగతికి ((%ూఎ+%) తోటి, చెంచు గిరిజన ఆదిమతి తేగలు విద్యార్థిని/విద్యార్థులు మాత్రమె) మొత్తము (2) సీట్లు .. ఇ ట ి ట దరఖాస్తుఫారములను తేది: 03-07-2025 నుండి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయము, రూము నెం. 208, రెండవ అంతస్తు, జిల్లా సమీకృత కార్యాలయము, నిజామాబాద్ యందు లభించును. ఇట్టి పూర్తీ చేసిన దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది:7-07-2025 సాయంత్రము: 5.00 గం.ల వరకు తీసుకోనబడును. ఇతర వివరములకై ఈ నెంబర్లకు 9912086022 కు కార్యాలయ పని దినములలో సంప్రదించగలరు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

## రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి

**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి జూన్ 2 :** రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 63 జాతీయ రహదారులు వెళు ్తండడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, చేపట్టాల్సిన చర్యలపై ఇదివరకటి సమావేశాల్లో తీసుకున్న అన్ని నిర్ణయాలు అమలు అయ్యేలా.చూడాలన్నారు. ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించి, వాటికి పరిష్కారం, ప్రత్యామ్నాయాలు అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. ఈ దిశగా పోలీస్, ఆర్ అండ్ బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు చేపట్టిన ఫలితంగా 2023 సంవత్సరం నుండి పోలిస్తే రోడ్డు%ఎ% ప్రమాదాలు తగ్గుతూ వస్తున్నాయని అన్నారు. అయితే మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని, తద్వారా విలువైన నిండు ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరిచేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పట్టణాల్లోని ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రోడ్లను ఆక్రమించుకుని బోర్డులు వంటి వాటిని ఏర్పాటు చేసిన దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని, రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న వంటి వ్యవసాయ పంటలను ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులు, ప్రధాన మార్గాలలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపకుండా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని
# పరామర్శించిన మానాల

**ఏర్గట్ల జులై 02: (ప్రజాజ్యోతి)** మండల%శీ%లోని తడపాకల్ లో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనాల మోహన్ రెడ్డి తడపాకల్ గ్రామంలోని జింక అన్వేష్, జింక అనిల్ నాన్న ఆరోగ్యం బాగాలేక ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమదేవరెడ్డి,బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడెపు గంగాప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, జెడ్పిటిసి గుళ్లే రాజేశ్వర్, ఎండి మునిరుద్దీన్, రవి రెడ్డి, దిబ్బశీను, లింగారెడ్డి, శాంసన్, గజేందర్, రొక్కెడ సంజీవ్, లూన సాయన్న, తుపాకుల శ్రీనివాస్ గౌడ్,దొబ్బల మహేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న జవాన్‌కు సన్మానం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 2** బిబిపేట్ మండల కేంద్రంలో 22 సంవత్సరాల నుండి భారతదేశ సేవలో సైనికుడిగా విధులు నిర్వహించి ఆపరేషన్ సింధూర్ లో పాల్గొనీ దిగ్విజయంగా ఇంటికి తిరిగివచ్చిన శుభ సందర్భంగా బిబిపేట వాసులు ఎనుగండ్ల రాజు ను ఆర్మీ రేస్ మెంట్ బోర్డు సభ్యుల బృందం వచ్చి సైనికుని స్వగ్రామం అయిన బీబీపేట లోని సొంత ఇంటికి వచ్చి ఆర్మీ సైనిక దంపతులు ఎనుగండ్ల రాజు మీనా దంపతులను మరియు వారి తల్లిదండ్రులను సన్మానించి పాదాభివందనం చేశారు. ఆర్మీ రెస్మెంట్ బోర్డు సైనికులు మాట్లాడుతూ దేశ భక్తి కోసం మనమంతా సైనికులమై భారతమాత సేవ కోసం సేవ చేసి మాతృ భూమి రక్షణకు జీవించాలని భారతమాత రక్షణ కై ప్రతి సైనికుడు దీక్ష తో పనిచేస్తున్న సందర్భాన్ని గ్రామంలోని సైనికుని ప్రతి ఒక్కరు గౌరవించుకొని ఆరాధించాలని ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న సైనికునికి పాదాభివందనం చేసి గౌరవ వందనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్మీ రెస్మెంట్ బోర్డు సభ్యుల బంధం సీఐ శివ నందుల శ్రీనివాస్, సుబేదార్, టి రాములు, హవల్ దర్, లానోస్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి, సిపాయి స్వామి, సిపాయి అనుదీప్ రెడ్డి గ్రామస్తులు నర్సింలు దేవరాజ్ రవి రమేష్ శ్రీనివాస్ రవి సుదర్శన్ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన గుంత

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 2** బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో జనగామ నుండి దోమకొండ వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో గుంతలుగా మారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ఇట్టి గుంత కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు కోరుతున్నారు. కాబట్టి అధికారులు చొరవ తీసుకొని ఇట్టి రోడ్డు మధ్యలో ఉన్న గుంతను మరమ్మత్తు చేయించాలని వాహనదారులు కోరుచున్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**
**ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష**

**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి జూన్ 2 :** పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు.

కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని,



మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్దీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్దీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్దిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

## జిల్లాలకు అధ్యక్షుల నియామకం

**బాన్సువాడ ఆర్ సి జూలై 02( ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లాలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ మున్నూరుకాపు యువత మున్నూరుకాపు సోషల్ మీడియా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం చేశారు ఈ కార్యవర్గ సమావేశం అనంతరం మున్నూరు కాపు ముద్దుబిడ్డ కీర్తిశేషులు శ్రీ ధర్మపురి శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వనవల ప్రవీణ్ కుమార్ ,మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజీవ్ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీ చింతపండు మహేందర్ మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ ఎర్రం సంజీవ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిశెట్టి మోహన్ ,యువత రాష్ట్ర కార్యదర్శిలు శ్రీ డోంగ్లి శ్రీనివాస్, శ్రీ పెద్ద పోతన్న , రాము , ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో నిజామాబాద్ జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా శ్రీ కలికోట ప్రశాంత్ మున్నూరుకాపు యువత నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా శ్రీ ఎడల సతీష్ ,మున్నూరుకాపు యువత కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా శ్రీ బండి వార్ దత్తు మున్నూరు కాపు యువత జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్ పటేల్ మున్నూరుకాపు యువత కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా గంప మహేష్ లను జిల్లా అధ్యక్షులు గా నియమించారు నిజామాబాద్ జిల్లా యువత ఉపాధ్యక్షులుగా సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా సాయినాథ్ , జిల్లా కార్యదర్శిగా గంగరాజు ,కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు యువత ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాస్ ,ఆకుల స్వామి ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండా మొగులయ్య , జిల్లా కార్యదర్శిగా పూరం గంగారం , మరియు బోనాల సంజీవ్ ,జిల్లా కోశాధికారిగా సూదం విటల్ , నిజామాబాద్ జిల్లా మున్నూరుకాపు సంఘం సోషల్ మీడియా ఇంచార్జి గా సూర శివకుమార్, కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా జి సుధీర్ కుమార్ , బోధన్ నియోజకవర్గ మున్నూరుకాపు యువత ఇంచార్జి గా ఉషికే మారి శ్రీనివాస్, నియమించారు. ప్రతి ఒక్కరు సంగం బలోపేతం కోసం ప్రతి ఒక్కరం కార్మిక సమావేశంలో నియమించిన ప్రతి ఒక్కరుపని చేస్తామని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు .



# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జులై 2. బుధవారం జిల్లా కలెక్టర్ కామరెడ్డి పట్టణ పరిధిలోని 13వ వార్డు టేక్రీయల్ లో ఇద్దరికీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదవారు కూడా గౌరవంగా సొంత ఇంటిలో నివసించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గృహనిర్మాణ శాఖ అధికారుల సూచనల మేరకు నాణ్యతగా త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు సహకారం అందించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్, గృహనిర్మాణ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌కు సన్మానం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 2.** జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా ఇటీవల నియామకమైన ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కామారెడ్డి పర్యటన కు వచ్చిన కల్కి మానవ సేవా సమితి, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో కల్కి ఆలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను ఆకాంక్షించాలని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు,ఆలయానికి విచ్చేసిన పిసిసి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావును సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గంప ప్రసాద్,ఆలయ సేవకులు ఎర్రం విజయ్,ఎర్రం సూర్యకాంతం, నాయకులు గోనె శ్రీనివాస్,కిరణ్, సర్వర్ లు పాల్గొన్నారు.

## గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

**కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 2.** బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మహిళా, శిశు సంక్షేమ శాఖ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముందు శ్యామ్, మామ్ పిల్లల శాతం అంగన్వాడీల వారీగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పౌష్టికాహార పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం అందించి క్రమం తప్పకుండా వారి ఎత్తు బరువులు కొలిచి వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగేల చర్యలు తీసుకోవాలి అన్నారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున అంగన్వాడి పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ వేడి ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను విసిట్ చేసేటప్పుడు చిన్నారులు హాజరు శాతం తక్కువగా ఉంటుందని ఇకనుండి అంగన్వాడి కేంద్రాల్లో రిజిస్టర్ అయిన పిల్లలందరూ తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా జిల్లా సంక్షేమ అధికారి, సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలను విజిట్ చేయాలని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాల నిర్మాణం మరియు వాటర్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ మొదలగు పనుల గురించి చర్చించి ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సందర్భాలలో గృహహింసకు గురైన మహిళలకు సఖి కేంద్రం ద్వారా సేవలు అందించాలని, అనాధ పిల్లల దత్తత, వివిధ సందర్భాల్లో రిస్కు చేసిన బాలలకు సంరక్షణ చర్యలు తీసుకోవాలని, న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చిన్నారులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డి ఎం అండ్ హెచ్ వో చంద్రశేఖర్, ఈ ఈ పిఆర్, విద్యుత్తు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,సిడిపిఓ లు, సూపర్వైజర్లు, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 2** నిజాంసాగర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ సబ్ కలెక్టర్ కిరణ్మయి బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆమె పరిశీలించారు. సదస్సులో ఇప్పటివరకు 1,195 దరఖాస్తులు వచ్చాయన్నారు. 306 మందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మరో 87 మందికి నోటీసులు జారీ చేయాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట మండల రెవెన్యూ అధికారి బిక్షపతి, ఆర్ ఐ సాయిలు, సీనియర్ అసిస్టెంట్ విజయ్, సర్వేయర్ శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## రైస్ మిల్లు తనిఖీ

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 02** ప్రభుత్వానిబంధనల మెరకే రైస్ మిల్లు నడపాలని, కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్ అన్నారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని శ్రీ సిద్ధి వినాయక ఇండస్ట్రీస్ రైస్ మిల్లు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైస్ మిల్లు ధాన్యం, బియ్యం పరిశీలించి, రైస్ మిల్లు నిల్వ ఉన్న ధాన్యం బియ్యంను నిల్వ ఉంచే విధానం పరిశీలించారు. రైస్ మిల్ సంబంధించిన రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఉన్నాయా లేవో పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నడుస్తున్నాయా, లేదా విషయాన్ని రికార్డులను పరిశీలించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని, రైస్ మిల్ ఉత్పత్తి అయ్యే బియ్య%శీ% నాణ్యతను పరిశీలించారు. రైస్ మిల్ నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా రైస్ మిల్లు నడపాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వనమోత్సవ కార్యక్రమంలో భాగంగా రైస్ మిల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డిఎస్ఓ మల్లికార్జున్, బిచ్కుంద నయాబ్ తాసిల్దార్ ఖలీల్, రైస్ మిల్లు నిర్వాహకులు పాల్గొన్నారు.





## పలు కుల సంఘ భవనాలకు ప్రారంభోత్సవాలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 2.** మాచారెడ్డి మండలంలో అంతంపల్లి లక్ష్మీ రావులపల్లి గ్రామాలలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన సొంత నిధులతో ఒప్పుకున్నటువంటి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల అధ్యక్షులు బుస సురేష్, జిల్లా సీనియర్ నాయకులు పొన్నాల వెంక రెడ్డి, మండల ఇంచార్జ్ పండ్ల ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ హారిక సాయి భరత్ యాదవ్ కిషన్ గౌడ్ బాలచంద్రం కళ్యాణ్ రవి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





## వ్యవసాయ శాఖ విద్యాశాఖ అధికారులకు వినతి

**రామారెడ్డి జూలై 2 (ప్రజా జ్యోతి)** వ్యవసాయ,విద్యాశాఖ అధికారులకు జాతీయ మానవ హక్కుల కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు బుధవారం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పంట విత్తనాలు విక్రయిస్తున్న దుకాణదారులపై నిగా పెట్టాలని ఏ ఒక్క రైతు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోకూడదని విత్తనాలు విక్రయిస్తున్న దుకాణం దారులపై నిఘా పెట్టి తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అనంతరం అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకొని అనుమతులేని పాఠశాలలపై చర్యలు తీసుకొని మూసివేయాలని విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ విజయ భాస్కర్ రావు, సహాయ చైర్మన్, జనరల్ సెక్రెటరీ, మీడియా కన్వీనర్, మండలాల చైర్మన్ వైస్ చైర్మన్ లు పాల్గొన్నారు.



# జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సుధీర్ కుమార్

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 02.** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో బుధవారం మున్నూరుకాపు సంఘం తెలంగాణ, మున్నూరుకాపు యువత, కామారెడ్డి జిల్లా కోశాధికారిగా సుధాం విఠల్ మున్నూరుకాపు సోషల్ మీడియా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యవర్గం ఎన్నికలలో బాన్సువాడ కి చెందిన జీ. సుధీర్ కుమార్ కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వినర్ గా నియామతులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ నీలం సంజీవ్ పటేల్, మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., జిల్లాలోని మున్నూరుకాపు రైతుల కోసం, విద్యార్థుల హాస్టల్స్ కొరకు, బీసీ రిజర్వేషన్ల పెంపు కొరకు పోరాడతానని, కాపు జాతి ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారానికి పాటుపడుతానని, కామారెడ్డి జిల్లాలోని బీసీ హాస్టల్స్ లో విద్యార్థులకు సరైన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనవల ప్రవీణ్ కుమార్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిశెట్టి మోహన్, యువత రాష్ట్ర కార్యదర్శిలు డోంగ్లి శ్రీనివాస్, నూతన కార్యవర్గ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన సీఈ



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 2** నిజాంసాగర్ ప్రాజెక్టును ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్ బుధవారం సాయంత్రం సందర్శించారు. ప్రాజెక్టు వరద గేట్లను, ప్రాజెక్టు నీటిని, ప్రాజెక్టు పరిసరాలను ఆయన పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రాజెక్టు విడుదలకు సంబంధించిన పరికరాలకు చెక్ చేసుకోవాలని ప్రాజెక్టు అధికారులను సూచించారు. ప్రాజెక్టులో నీటి సామర్థ్యం పెరిగిన అనంతరం దిగువకు వదిలేందుకు ప్రాజెక్టు గేట్లు మోరాయించకుండా ఉండేందుకు గ్రీస్, ఆయిల్ వాటికి వాడాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ప్రాజెక్టు ఎస్ఈ రాజశేఖర్, ప్రాజెక్టు ఈఈ సోలేమాన్, ప్రాజెక్టు ఏఈఈలు శివ ప్రసాద్, సాకేత్, అక్షయ్, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

### ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 02** వర్షాకాలం ప్రారంభంమైనందున అపరిశుభ్రవాతావరణంలో వ్యాధికారక క్రీములు అభివృద్ధి చెంది వ్యాధులను వ్యాపింపాచేస్తాయని అధికారులు అప్రమత్తంగా ఉండి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెద్ద కొడపగల్ ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో క్రమం తప్పకుండా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించలన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరిగి మనుషులను కుడితే మలేరియా,డెంగ్యూ వ్యాధులు వస్తాయని డ్రైనేజిలను శుభ్రపరచాలని, పల్లపు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఆయిల్ బాల్స్ వెయ్యాలని, ఫాగింగ్ చేయాలని,ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రై డే నిర్వహించలన్నారు. డోర్ టు డోర్ తిరిగి చెత్తను సేకరించి చెత్తను వేరు చేయాలని అన్నారు. త్రాగునీటి సరఫరా పైప్ లైన్లు లీకేజీ కలుషితం కాకుండా జాగ్రత్త పడాలన్నారు. అన్ని తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు.

ఇందిరమ్మ గృహ నిర్మాణాలు ప్రభుత్వ ప్రతిష్టత్మక కార్యక్రమమనికి మంజూరైనా ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా జరగాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక జరిగి ఇంకా ఇంటి నిర్మాణానికి మార్కింగ్ కానీ ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్ వెంటనే చేపట్టాలని అన్నారు. ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచుతూ, దిన సారి కూలి అధికంగా పొందేలా పనులు చేపట్టాలని అన్నారు. రైతులకు పంట దిగుబడి పెంచేలా ఫామ్ పాండ్ ల నిర్మాణం, ఉద్యనవన తోటల పెంపకం, నీటిగుంతల నిర్మాణం అలాగే నిర్దేశిత లక్ష్యం మేర ఇతర పనులు చేపట్టాలని అన్నారు. భూగర్భలోకి నీరుఇంకి భూగర్భ నీటిమట్టం పెరిగేలా గ్రామాల్లో బోర్ల వద్ద సామూహిక ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇండ్లలలో వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జులై 2.** పోక్సో కేసులో నిందితునికి 20 సం.ల కఠిన కారగారా జైలు శిక్ష, 60,000 -రూపాయలు జరిమానా విధించడం జరిగిందని, జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదనీ జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. తేది 02.07.2022 న లింగంపేట్ మండలం ముస్తాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, ఎప్పటిలాగే రాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించాడు. అయితే రాత్రి సుమారు 10 గంటల సమయంలో లేచి చూసినప్పుడు తన 14 ఏళ్ల మైనర్ కుమార్తె కనిపించలేదు. వెంటనే చుట్టుపక్కల గాలించినా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో మరునాడు తేది 03.07.2022 నాడు లింగంపేట్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా గ్రామస్తులను విచారించగ తెలిసింది లింగంపేట్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన అక్కరేని శ్రీకాంత్ (వయసు 20 సంవత్సరాలు, వృత్తి ట్రాక్టర్ డ్రైవర్) ముస్తాపూర్, గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తుండగా మైనర్ బాలికతో పరిచయం ఏర్పర్చుకున్నాడు. ఆమెను ప్రేమిస్తున్నాను,అని మాయమాటలు చెప్పి ఫోన్ నంబర్ తీసుకుని తరచుగా మాట్లాడుతూ ఆమెను వేధించినాడు. అలాగే తేది 02.07.2021 రాత్రి 10 గంటల సమయంలో బాలికకు ఫోన్ చేసి,ఇంట్లో నుండి బయటకు రమ్మని చెప్పి, బైక్పై మేడ్చల్ జిల్లా దబిల్పూర్ వద్దకు తీసుకెళ్లి అక్కడ కూడా లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక ఇంటివారు ఆమె కనిపించటలేదని లింగంపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయాన్ని తెలుసుకొని నిందితుడు తేది 06.07.2021న బాలికను లింగంపేట్ పోలీస్ స్టేషన్ వద్ద వదిలి పరారయ్యాడు. విషయములో సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిని అరెస్టు చేయడం తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి సిహెచ్ విఆర్ ఆర్ వర ప్రసాద్, ని%శీ%దితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష 60,000 - రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ కె. శేషు, ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి ఎలారెడ్డి డిఎస్పి కె. శశాంక్ రెడ్డి, యస్ఐ కె. శ్రీకాంత్, ప్రస్తుత ఎలారెడ్డి డిఎస్పి యస్. శ్రీనివాస్ రావు, యస్ఐ,వెంకట్ రావు,కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాజయ్య, ఏఎస్సై రామేశ్వరు రెడ్డి, సీడీవో సాయిలు , తదితరులను అభినందించడం జరిగిందన్నారు.

## ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి సేవలు ఎనలేనవి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 2.** బదిలీపై హైదరాబాద్ కమిషనరేట్కు వెళ్లనున్న ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి కి,జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,ఆదేశాల మేరకు, బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై, డీఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఏఆర్ డీఎస్పీగా యాకూబ్ రెడ్డి, అత్యుత్తమ సేవలు అందించారు. ఎన్నికల సమయంలో పార్లమెంట్, ఎమ్మెల్సీ మరియు పోటీ పరీక్షల సందర్భాల్లో భద్రత ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించారు. ఆయన శ్రద్ధ, నిబద్ధత, అంకితభావం పోలీస్ విభాగానికి మంచి పేరు తెచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణం అయినా, ఎక్కడ పనిచేసినా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సేవలందించడం యాకూబ్ రెడ్డి,చూపిన మంచి ఉదాహరణ" అని ప్రశంసించారు. ఈ సందర్భంగా డీఎస్పీ యాకూబ్ రెడ్డి, మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఏఆర్ విభాగంలో ఒక సంవత్సరం పాటు సేవలందించడం నాకు ఎంతో సంతృప్తికరంగా అనిపిస్తోంది. ఈ సమయంలో పోలీస్ అధికారుల సహకారం మరువలేనిది. జిల్లాలో యువశక్తితో, స్పష్టమైన విజన్తో పోలీస్ వ్యవస్థను ముందుకు నడిపిస్తున్న జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, నేతృత్వంలో పని చేయడం నా వృత్తి జీవితంలో గర్వకారణంగా నిలిచింది. ఆయన అందించిన మార్గదర్శనం, ప్రోత్సాహం జీవితాంతం గుర్తుండిపోయే అనుభవం అని డిఎస్పి, అన్నారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, పీసీఆర్ సీఐ శ్రీధర్, ఆర్ఐలు, ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.